ఆకాశవాణి, హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 20.08.2024 సమయం: 1310 గంటలు

ముఖ్యాంశాలు

1. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు విజయవంతంగా అమలు చేసి ప్రజలు లబ్ధి పొందేలా చూడాలని కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అధికారులకు సూచించారు.
2. 1980 వ దశకంలోనే దేశానికి సాంకేతిక పరిచయం చేసిన వ్యక్తి మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 80 వ జయంతి సందర్భంగా ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా పలువురు ప్రముఖులు నివాళులర్పిస్తున్నారు.
3. రాష్ట్రంలో మంకీ పాక్స్ వ్యాధిని ఎదుర్కోడానికి చర్యలు చేపట్టాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ అధికారులను ఆదేశించారు.
4. రాష్ట్రంలో రాగల వారంరోజుల్లో తేలిక పాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

KRMNR BANDI SANJAY

కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు విజయవంతంగా అమలు చేసి ప్రజలు లబ్ధి పొందేలా చూడాలని కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అధికారులను కోరారు. కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియం లో జిల్లా లోని వివిధ శాఖల అధికారులతో ఆయన ఈరోజు సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా లోని వివిధ శాఖలు నిర్వహిస్తున్న పనులను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్న తీరుపై ఆయా శాఖ అదికారులను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు మారుమూల గ్రామాల పేద ప్రజలకు చెరువయ్యేలా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్ర మంత్రి అధికారులకు చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమెల సత్పతి, అదనపు కలెక్టర్ లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, ఆర్ డి ఓ కె మహేశ్వర్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

PTC KRMNR

RAJEEV GANDHI JAYANTHI REVANTH REDDY

1980 వ దశకంలోనే దేశానికి సాంకేతిక పరిచయం చేసిన వ్యక్తి మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 80వ జయంతి కార్యక్రమాన్ని ఈరోజు రాష్ట్రంలో జరుపుకుంటున్నారు. ముఖ్యమంత్రి రేంవత్ రెడ్డి హైదరాబాద్ సోమాజీ గూడలో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. రాజీవ్ గాంధీ దేశ సమగ్రత కోసం ప్రాణాలర్పించారని ..... దేశంలో కంప్యూటర్ యుగాన్ని సృష్టించారని రేవంత్ రెడ్డి అన్నారు. మహాత్మాగాంధీ స్పూర్తితో రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయతీరాజ్ వ్యవస్థను రాజీవ్ గాంధీ మరింత బలోపేతం చేశారని ఆయన అన్నారు. యువతకు రాజీవ్ గాంధీ స్పూర్తిదాయకమని అంటూ..... సోనియా పట్టుదల వల్లే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని, స్వాతంత్ర్యం తెచ్చిన కుటుంబాన్ని బీఆర్ ఎస్ పార్టీ నాయకులు అవమానిస్తున్నారని ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.

DESK

KALESWARAM  COMMISSION

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలకు సంబంధించిన అంశాలపై విచారణ చేస్తున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రేపటి నుంచి  బహిరంగ విచారణ చేపడుతుంది.  ఇప్పటి వరకు అఫిడవిట్లు దాఖలు చేసిన అధికారులను..... అందులోని అంశాల ఆధారంగా  కమీషన్ వారిని ప్రశ్నించనుంది.  కాళేశ్వరం ఆనకట్టల అంశాలపై రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ విభాగం ఇప్పటికే విచారణ చేసిన నేపథ్యంలో అందుకు సంబంధించిన మధ్యంతర నివేదికనూ ఇవ్వాలని కమిషన్ ఆదేశించింది. కాగా..... విజిలెన్స్ డీజీ సీవీ ఆనంద్  నిన్న జస్టిస్ పీసీ ఘోష్ ముందు హాజరయ్యారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టల అంశాలకు సంబంధించి విజిలెన్స్ విచారణ గురించి ఆయన వివరించారు.

DESK

KMM CENTRAL TEAM INSPECTION

ఖమ్మం జిల్లాలో పలు మండలాల్లో రేషన్ షాపులు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన అమలు తీరును ఢిల్లీ నుండి వచ్చిన కేంద్ర సాంకేతిక బృందం సభ్యులు తనిఖీ చేస్తున్నారు. రేషన్ బియ్యం నాణ్యతపై ఆరా తీసిన  వారు ప్రతీనెలా నాణ్యమైనా బియ్యం ఇస్తున్నారా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే, అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యతను కూడా తనిఖీ చేశారు. ఈ బృందానికి రామచంద్రరావు, సునీత నేతృత్వం వహించగా, డిప్యూటీ  తహసీల్దార్ విజయ్ బాబు, FCI గోదాం ఇన్చార్జ్ చత్రసింగ్ తదితరులు పాల్గొన్నారు.

PTC KMM

BRS MLC KAVITHA BAIL PITEETION

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో విచారణ ఎదుర్కొంటున్న BRS ఎమ్మెల్సీ  కవిత బెయిల్ పిటీషన్ విచారణను సుప్రీం కోర్టు ఈనెల 27 కి వాయిదా వేసింది. జస్టిస్ గవాయి, జస్టిస్ కేవీ విశ్వనాథన్ తో కూడిన ధర్మాసనం  ఈరోజు  బెయిల్ పిటీషన్ ను విచారించింది.  బెయిల్ పిటిషన్ పై ఈడీ కౌంటర్ దాఖలు చేయకపోవడంపై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసి...... ఈ నెల 27నాటికి కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ సందర్బంగా కవిత

తరఫు న్యాయవాది ముకుల్ రోహిత్గీ వాదనలు వినిపిస్తూ.. మహిళగా కవిత బెయిల్ కు అర్హురాలని తెలిపారు. ఇదే కేసులో సహ నిందితులుగా ఉన్న మనీష్ సిసోడియా, అర్వింద్ కేజ్రీవాల్ కి బెయిల్ మంజూరు చేశారని, కవితకు బెయిల్ ఇవ్వాలని ముకుల్ రోహత్గి కోరారు. లిక్కర్ కుంభకోణం కేసు విచారణ పూర్తయిందని, చార్జిషీట్ కూడా ఫైల్ చేసినందున బెయిల్ మంజూరు చేయాలని వాదనలు వినిపించారు. ఇరువర్గాల వాదనలు నమోదు చేసుకున్న ధర్మాసనం విచారణను ఈ నెల 27కు వాయిదా వేసింది.

DESK

NSP VUDYUTH VUTPATTHI

నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ లోని ప్రధాన జలవిద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది.. సాగర్ కు ఈఏడాది జు లై 29వ తేది నుంచి వరద నీటి రాక ప్రారంభం కావడంతో జెన్ కో అధికారులు విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించారు. గత 20 రోజుల్లో 267 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేశారు. సాగర్ ప్రధాన జలవిద్యుత్ కేంద్రంలో మొత్తం 8 టర్బైన్లు ఉండగా, ఒక్కో టర్బైన్‌కు 110 మిలియన్ యూనిట్ల ద్యుత్‌ను ఉత్పత్తి చేసే సామర్థ్యం ఉంది. ఇందులో రెండో నంబరు టర్బైన్ గత ఏడాది మరమ్మతులకు గురికాగా ప్రస్తుతం ఏడు టర్బైన్ల ద్వారా మాత్రమే విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్నారు. ఈ ఏడాది సాగర్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం 1 వెయ్యి 530 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం ను చేరుకుంటామని జెన్‌కో అధికారులు పేర్కొంటున్నారు.

PTC NLG

RAJA NARASIMHA MONKEY POX

రాష్ట్రంలో మంకీ పాక్స్ వ్యాధి నివారణకు...చికిత్సకు అవసరమైన ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ అధికారులను ఆదేశించారు. విదేశాల్లో మంకీపాక్స్ వైరస్ కేసులు పెరుగుతుండటంతో WHO హెచ్చరికలు, కేంద్ర ప్రభుత్వం గైడ్ లైన్స్ జారీ చేసిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమయ్యింది. ఆసుపత్రుల్లో మంకీపాక్స్ కేసులకు ప్రత్యేక వార్డులను సిద్ధం చేయాలని ఆయన అధికారులకు చెప్పారు. కాగా......రాష్ట్రంలో ఇప్పటి వరకు ఈ వ్యాధి కేసులు నమోదు

కాలేదని అధికారులు మంత్రికి వివరించారు. గాంధీ, ఫీవర్ ఆస్పత్రుల్లో ప్రత్యేక వార్డులను సిద్ధంగా ఉంచుకోవాలని దామోదర రాజనర్సింహ సూచించారు. ఈ సమీక్షలో వైద్యారోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా, కమిషనర్ ఆర్.వి.కర్ణన్, డీహెచ్ రవీందర్, వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

DESK

TS RAINS LEAD

రాష్ట్రంలో రాగల వారంరోజుల్లో తేలిక పాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. హైదరాబాద్‌తో సహ తెలంగాణలోని పలు ప్రాంతాలలో ఈ తెల్లవారుజామున భారీ వర్షం కురిసింది. గడిచిన 24 గంటల్లో జోగులాంబ గద్వాల్ జిల్లా.... అయిజ లో ఈ ఉదయం 5 గంటల వరకు అత్యధికంగా 116.5 మి.మీ వర్షపాతం నమోదైంది. నల్గొండ, సూర్యాపేట, నిజామాబాద్, వనపర్తి, యాదాద్రి భువనగిరి, సిద్దిపేట, నిర్మల్ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో నిన్నటి నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. IMD రికార్డుల ప్రకారం, ప్రస్తుత నైరుతి రుతుపవనాల వల్ల తెలంగాణలో సాధారణ వర్షపాతం నమోదైంది. రాష్ట్రంలో సాధారణ వర్షపాతం 489.6 మిల్లీమీటర్లు కాగా ప్రస్తుతం 556.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

MSL/ISD

TS RAINS ADD SRD

సంగారెడ్డి జిల్లాలో ఈ ఉదయం వరకు 13.9 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. అత్యధికంగా రామచంద్రపురం లో 9.1 సెంటీమీటర్ల వర్ష కురిసింది. నిన్న సాయంత్రం నుంచి రాత్రి 11 గంటల వరకు జిల్లా వ్యాప్తంగా ఓ మోస్తరు వర్షం కురిసింది. సంగారెడ్డి లో 23.3 మిల్లీమీటర్లు, కొండాపూర్ 43.8 మిల్లీమీటర్లు, సదాశివపేట 42.2 మిల్లీమీటర్లు వర్షం కురిసింది.

PTC SRD

WGL KONAYIMAKULA LIFT IRRIGATION

వరంగల్ జిల్లా లోని కోనాయిమాకుల లిఫ్ట్ ఇరిగేషన్ ట్రయల్ రన్ కు వేగవంతంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. జిల్లాలోని గీసుకొండ మండలం కోనాయిమాకుల గ్రామంలో 14 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించటానికి రూపొందించి నిర్మించిన కోనాయిమాకుల లిఫ్ట్ ఇరిగేషన్ పనులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

PTC WGL